# మళ్లీ ఆదరిస్తే..మరింత అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- ప్రతి సారి ఎన్నికల ముందు వచ్చే గడ్డం వినోద్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- బెల్లంపల్లి, తాండూర్ మండలాల్లో ప్రచారం
- కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు


బెల్లంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


బెల్లంపల్లి : కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబర్ 21:నియోజకవర్గ ప్రజలు మూడవసారి మళ్లీ ఆదరిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్లలో బెల్లంపల్లి నియోజకవర్గాన్ని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. మరో సారి అవకాశం ఇస్తే పెండింగ్‌లో ఉన్న పనులను కూడాపూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు వచ్చే గడ్డం వినోద్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. డబ్బులకు ఆశపడిన నాయకులు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని విమర్శించారు. 2018 ఎన్నికల్లో స్థానికంగా ఇల్లు కట్టుకుని ఉంటానని చెప్పిన వినోద్ పత్తా లేకుండా పోయాడని ఎద్దేవా చేశారు. మరో సారి బెల్లంపల్లిలో ఉంటానని ఎక్కడిక్కడా శపథాలు చేస్తున్నా ఆయన ప్రస్తుత ప్రచారంలోనే మంచిర్యాల నుంచి బెల్లంపల్లికి రాకపోకలు సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ఫలితాల అనంతరం వినోద్ ఇక్కడ కనిపించకుండా పోతారని ప్రజలు గమనించాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలను తిప్పికొట్టాలని సూచించారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తే సీఎం కావడంతో రైతుల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగలా చేశారని గుర్తు చేశారు. మూడు గంటల కరెంట్ చాలంటూ, వ్యవసాయంపై కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్ గెల్లి రాజలింగు, నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**మూడవసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం**

:మూడవసారి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన 200 మంది ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని స్పష్టం చేశారు. కల్లిబొల్లి మాటలతో ఎన్నికల ముందు వచ్చే ప్యారచూట్‌ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు, మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


బెల్లంపల్లి : రోడ్ షోలో పాల్గొన్న ప్రజలు


తాండూర్: బోయపల్లిలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**అభివృద్ధి, పథకాలను చూసే బీఆర్ఎస్‌లో చేరికలు**

తాండూర్, నవంబర్ 21 : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, సీఎం కేసీఆర్ జనరంజక పాలన చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ గ్రామపంచాయతీ నుంచి వార్డు సభ్యురాలు ఉప్పుట్ల సుజాత, నాయకులు దుర్గాచరన్ దాదాపుగా 100 మంది ఇతర పార్టీలకు చెందిన నాయకులు, మహిళలతో పాటు పెద్ద సంఖ్యలో యువకులు బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తాండూర్‌లో ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ....సీఎం కేసీఆర్ అద్భుతమైన పాలన, రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి తాము ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి చిన్నయ్య గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి పితామహుడని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని, ఈ రెండు ఏడుపుగొట్టు పార్టీలేనని, తెలంగాణకు శనిలా దాపురించాయని విమర్శించారు. అనంతరం తాండూర్ గ్రామంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకుడు కావాలా... లేక ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చి పోయే నాయకుడు కావాలో మీరే నిర్ణయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


తాండూర్ : మాదారంలో ప్రచారం చేస్తున్న మంగీలాల్, సతీశ్, మహీదర్‌గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులు

**స్థానిక నాయకుడికే పట్టం కడదాం...**

తాండూర్ నవంబర్ 21 : స్థానికుడైన బెల్లంపల్లి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యకే మరోసారి పట్టం కడుదామని బుగ్గ దేవస్థానం చైర్‌పర్సన్ మాసాడి శ్రీదేవి అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గెలుపు కోసం తాండూర్ మండల మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం విస్తృతంగా చేస్తున్నారు. మంగళవారం బోయపల్లిలో శ్రీదేవి, సర్పంచ్ భీమ సునీత, సీనియర్ నాయకుడు మాసాడి నారాయణ, భీమ రాజ్‌కుమార్, మిట్ట వేణుగోపాల్, రుకుం తిరుపతి, బీఆర్ఎస్ శేణులతో కలిసి ప్రచారం నిర్వహించగా, మాదారంలో నాయకులు బోడ సతీశ్, ధరావత్ మంగీలాల్, రామగోని మహీదర్‌గౌడ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అచ్చలాపూర్‌లో ఏఎంసీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, సర్పంచ్ దాగాం శంకరమ్మ, ఉప సర్పంచ్ అడ్వాల సత్యనారాయణ, నాయకులు దాగాం పాపయ్య, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

**దుర్గం చిన్నయ్య భారీ మెజార్టీతో గెలిపించాలి**

భీమిని, నవంబర్ 21 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యను ప్రజలందరూ భారీ మెజార్టీతో గెలిపించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం భీమిని మండలంలోని అక్కలపెల్లి, పెద్దపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక హామీలను అమలుచేశారన్నారు. రైతుల కోసం అనేక పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యను గెలిపించుకుంటామని గ్రామస్తులు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు సూరం మల్లేశ్, కో ఆప్షన్ సభ్యుడు ఆరీఫ్, ఉపసర్పంచ్ భీమయ్య, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

**లంబాడీతండా(కే)లో పరామర్శ..**

కాసిపేట, నవంబర్ 21 : కాసిపేట మండలంలోని లంబాడీతండా(కే) గ్రామంలో బోడ శంకర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, సహకార చైర్మన్ నీలా రాంచందర్, చింతల భీమయ్య, బానోత్ రాజేశ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


భీమిని : ప్రచారం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా


తాండూర్: బోయపల్లిలో ప్రచారం చేస్తున్న మాసాడి శ్రీదేవి, సర్పంచ్ భీమ సునీత, బీఆర్ఎస్ నాయకులు


తాండూర్ : వాసలమడ గ్రామంలో ప్రచారం చేస్తున్న గిరిజన నాయకులు


కాసిపేట : మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య